ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు



పాశర్లపూడిలో పైపులైన్ నుంచి గ్యాస్ లీక్ - 7లో

జగన్ చుట్టూ దెయ్యాలున్నాయ్



అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం 32వ రోజుకు చేరుకుంది. ముమ్మిడివరం సీడీపీవో కార్యాలయం ఎదుట శిబిరంలో వారు ముఖానికి మాస్కులు, చెవిలో పువ్వులు పెట్టుకుని సీఎం జగన్ చిత్రపటం ముందు 32 సంఖ్య కొవ్వొత్తి వెలిగించి నిరసన తెలిపారు. జగన్ చుట్టూ దెయ్యాలున్నాయని, అందుకే తమ సమస్యలకు పరిష్కారం లభించట్లేదన్నారు. - ముమ్మిడివరం

గెలిపిస్తే నెత్తినెక్కి కూర్చున్నారు...



జగన్‌ను సీఎంగా గెలిపిస్తే పీఠమెక్కి తమ నెత్తిన కుర్చున్నారని అంగన్‌వాడీలు తలపై కుర్చీలు పెట్టుకుని నిరసన తెలిపారు. రోడ్డున పడి కోర్కెల సాధనకు నిరంతరం ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. -మామిడికుదురు

ముఖం చాటేస్తున్న సీఎం



32 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా ముఖం చాటేస్తోందంటూ మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరంలో అంగన్‌వాడీలు శుక్రవారం ముఖాలకు కంచాలు, గరిటెలు అడ్డుపెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. - మండపేట



కలెక్టరేట్‌లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

'తెలుగు సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి'

అమలాపురం టౌన్, జనవరి 12: తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, పిండి వంటలతో పాటు భోగిమంటలు వేసి సందడి చేశారు. నేటి తరానికి విద్యతో పాటు సంస్కృతీ, సంప్రదాయాలను వారసత్వంగా అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ స్వయంగా గాలిపటాలను ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీవిశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

22న ఓటర్ల తుది జాబితా ప్రచురణ

అమలాపురం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న ప్రచురిస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధమని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ చాంబర్‌లో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపులు, అభ్యంతరాల కోసం అందించిన దరఖాస్తుల పరిష్కార ప్రగతిని వివరించారు. నాలుగేళ్లు ఒకేచోట పనిచేసిన ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. దివ్యాంగ ఓటర్లతో పాటు వందేళ్లు పైబడిన ఓటర్లను గుర్తించామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా యంత్రాంగం పని చేస్తుందన్నారు. యువ ఓటర్ల సంఖ్యను పెంచేందుకు కళాశాలల్లో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించామన్నారు. డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, దూరి రాజేష్ (బీజేపీ), వడ్డి నాగేశ్వరరావు (కాంగ్రెస్), కారెం వెంకటేశ్వరరావు (సీపీఎం), చంద్రరావు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.



27 గిన్నెల్లో ప్రసాదాలను అమ్మవారికి సమర్పిస్తున్న అర్చకస్వాములు

వాడపల్లిలో ఘనంగా కుడారై ఉత్సవం

ఆత్రేయపురం, జనవరి 12: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం వేకువజామునే గోదావరి జలాలను తీసుకువచ్చి ఉత్సవమూర్తికి అభిషేకం నిర్వహించారు. ధనుర్మాసం 27వ రోజును గోదా అండాళ్ అమ్మవారికి విశేష పూజలు జరిపి అలంకరణ చేశారు. వసంత మండపంలో కుడారై ఉత్సవంలో భాగంగా 27 గిన్నెల్లో ప్రసాదాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం పల్లకి మహోత్సవం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,24,172 లభించినట్టు ఈవో చెప్పారు.

ఎ బ రువు

సాగు కష్టమంటున్న అన్నదాతలు



ఆలమూరు, జనవరి 12: అసలే సాగు వ్యయం గణనీయంగా పెరిగి ఇబ్బందులుపడుతున్న రైతులకు ఎరువుల ధరల పెరుగుదలతో మరింత కష్టంగా మారనుంది. దాళ్వాలో ఎరువులను అధికంగా ఉపయోగించాల్సి వస్తుంది. అయితే సార్వా వరి సాగులో ఉన్న ధరలు దాళ్వాకు వచ్చేసరికి మరింత పెరిగాయి. ఒక్కో బస్తాకు దాదాపు రూ.100 నుంచి రూ.200 వరకు భారం పడుతోంది. ఎరువుల కంపెనీల ఏకతాటి నిర్ణయంతో డీఏపీ మినహా మిగిలిన అన్ని రకాల ధరలను పెంచడంతో రైతులు ఆ మేరకు తప్పక కొనాల్సి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల తయారీ ముడిసరుకుల ధరలతో పాటు తయారీ ఖర్చులు అధికంగా పెరగడంతో ఎరువుల ధరలను పెంచక తప్పలేదని కంపెనీల వాదన. అయితే ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే అమ్మాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. గత ఐదారు సంవత్సరాలుగా ఎరువులు, కూలీల ఖర్చులు గణనీయంగా పెరిగిపోవడంతో పాటు ప్రతి ఏటా ఏదో రూపంలో ప్రకృతి సహకరించకపోవడంతో చేతికందిన పంట దెబ్బతింటోంది. దీంతో అన్నదాతలు నష్టాలపాలవుతున్నారు. ప్రస్తుత దాళ్వా సీజన్లో ఎరువుల ధరలు అమాంతంగా పెరగడంతో దిక్కుతోచని స్థితిలో వున్నారు. ఎరువుల ధరల ప్రభావం కూరగాయలు, అన్ని రకాల వాణిజ్య పంటలపై ప్రభావం చూపే అవకాశముందని వారు చెప్తున్నారు.

ఎరువు పేరు	2023 జనవరి	2024 జనవరి
		(రూపాయల్లో)
20:20:0:13	1,200	1,350
28:28:0	1,500	1,700
14:35:14	1,500	1,700
ఎస్ఎస్‌పీ	530	620

రబీకి ఆర్బీకేల్లో ఎరువులు సిద్ధం

జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

అంబాజీపేట, జనవరి 12: రబీ పంటకు సంబంధించి సొసైటీలు, రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు తెలిపారు. గంగలకుర్రులోని ఆర్బీకేను శుక్రవారం ఆయన పరిశీలించారు. రబీ పంటకు నారుమడులు ముమ్మరంగా జరుగుతున్నాయని, నెలఖారుకు పూర్తికావాన్నారు. రైతులతో ఈ- పంట తప్పనిసరిగా నమోదు చేయాలని వీఏఏకు సూచించారు. ఆయన వెంట వ్యవసాయాధికారి సీహెచ్‌డీ విజయకుమార్, ఏఈవో డి.దుర్గారావు, వీఏఏ భీమారావు, వీహెచ్‌ఏ ప్రియాంక, రైతులు వున్నారు.



కలెక్టరేట్‌లో స్వామివివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురంలో స్వామి వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

అమలాపురం టౌన్, జనవరి 12: నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాల యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత వివేకానందునికి దక్కుతుందన్నారు. జాతీయ స్థాయిలో యువతలో ఉత్తేజాన్ని నింపేందుకు ఏటా జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. వివేకానందుడు సంఘ సంస్కర్త, తత్వవేత్త మాత్రమే కాదని, గొప్ప ఆలోచనాపరుడని వేదాంతం, యోగా, భారతీయ తత్వాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, పరిపాలనాధికారి కాశీవిశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజరు గోళ్ల రమేష్, సెక్షన్ సూపరింటెండెంట్ పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. స్వామి వివేకానంద విశ్వగురువుగా చరిత్రలో నిలిచిపోయారని మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. అమలాపురం ఎర్ర వంతెన వద్ద గల వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. వివేకానంద సేవా సమితి, నేదునూరు యువత సంయుక్త ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు మంత్రి విశ్వరూప్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కమిషనరు వి.అయ్యప్పనాయుడు, డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్, మోకా వెంకటసుబ్బారావు, కిరణ్, నల్లా పవన్‌కుమార్, బొర్రా వెంకటేశ్వరరావు, పెనుమాల చిట్టిబాబు, యల్లమిల్లి కొండ తదితరులు పాల్గొన్నారు.

భారీ భోగి దండ



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి సంక్రాంతి వేడుకల నిర్వహణకు దేవస్థానం ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా భోగి మంటలో వేసేందుకు 150 అడుగుల భోగి దండను తయరు చేశారు. - ఆత్రేయపురం

టీడీపీ పిలుస్తోంది రా... కదలిరా!

- 20న మండపేటలో సభకు హాజరుకానున్న చంద్రబాబు
- విజయవంతానికి టీడీపీ, జనసేన నేతల పిలుపు

మండపేట, జనవరి 12: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో ఈ నెల 20న జరిగే టీడీపీ పిలుస్తోంది రా... కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రజలకు పిలుపునిచ్చారు. మండపేట-ఆలమూరు రోడ్డులో జరిగే సభకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవుతారని ఆయన చెప్పారు. పట్టణంలోని బాబు-బాబు కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన వివరించారు. చంద్రబాబుతో పాటు జనసేన ముఖ్య నేతలు హాజరయ్యే ఈ సభ విజయవంతం కోసం రెండు పార్టీలు ఉమ్మడిగా పని చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి, అవినీతిని నేతలు ఎండగడతారన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన కార్యకర్తలు, ప్రజలు, హాజరై సభను విజయవంతం చేయాలని యనమల పిలుపునిచ్చారు. తొలుత టీడీపీ-జనసేన నేతలతో ఆయన సమీక్షించారు. మండపేట, పెద్దాపురం ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, వనమాడి కొండబాబు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అయితా బత్తుల ఆనందరావు, చెల్లి వివేకానంద, చిన్నం బాబూరమేశ్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల రామకృష్ణ, మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జిలు గంటి హరీష్‌మాధుర్, జ్యోతుల నవీన్, టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జిలు ముదునూరి మురళీకృష్ణంరాజు, చిటికెన రామ్మోహనరావు, యరగతపు బాబ్జీ, జనసేన అసెంబ్లీ ఇన్‌చార్జిలు వేగుళ్ల లీలాకృష్ణ, శెట్టిబత్తుల రాజబాబు, పితాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో బయటపడ్డ విభేధాలు

ప్రభుత్వ కార్యక్రమానికి హాజరుకాని ఎమ్మెల్యే చిట్టిబాబు, ఆయన వర్గీయులు

అంబాజీపేట, జనవరి 12: వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పుతో ఆ పార్టీలో విభేధాలు మరోసారి బయటపడ్డాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వీటిని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అందించాల్సి ఉంది. ఆయన రాకపోవడంతో జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఎమ్మెల్యేతో పాటు వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, ఉపాధ్యక్షుడు నాగవరపు నాగరాజు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పలువురు నేతలు కూడా రాలేదు. దీంతో పార్టీలో విభేధాలు బహిర్గతమయ్యాయి. ఎమ్మెల్యే చిట్టిబాబు వ్యతిరేక వర్గీయులు కొందరు నాయకులు, కార్యకర్తలు విప్పర్తి వచ్చిన వెంటనే జేజేలు కొట్టారు.



కొబ్బరి చెట్లు... చేల గట్ల మధ్య ప్రకృతి ఒడిలో ఆధ్యాత్మిక జాతర

ఉవ్వెత్తున ఎగసిపడే భక్తిభావం... తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలు ఉట్టిపడే వాతావరణం... సంక్రాంతి సంబరాలకు వన్నె తెచ్చే తీరు.. రంగురంగుల రెండెడ్ల బండ్లు... అశ్శరభ.. అశ్శరభ.. అల్లల వీరన్న అంటూ ఎటూ చూసినా వినిపించే ప్రతిధ్వనులు.. కోనసీమ కొబ్బరి చెట్టంత ఎత్తుతో సమానంగా భక్తుల భుజస్కంధాలపై ఊరేగింపు జరిగే కమనీయ దృశ్యాలు... దశాబ్దాల కాలం కిందట ఆవిర్భవించిన ప్రభల తయారీ, ఊరేగింపులు. తీర్థాలు నాటి నుంచీ కోనసీమ ప్రజల జీవన స్రవంతిలో సంప్రదాయంగా పెనవేసుకుపోయాయి. కనుమ పండగ సందర్భంగా ఈ నెల 16న కోనసీమలో జరిగే ప్రభల ఉత్సవంపై ప్రత్యేక కథనం... 7లో



కొబ్బరి చెట్లు.. చేలగట్ల మధ్య.. ప్రకృతి ఒడిలో..

ఆధ్యాత్మిక జాతర!

- 16న జగ్గన్నతోట ప్రభల తీర్థం
- కోనసీమలో ఉత్సవాలకు ఏర్పాట్లు
- జగ్గన్నతోట ప్రభల ఉత్సవానికి ప్రముఖుల గుర్తింపు
- 2020లో ప్రధాని మోదీ.. శివకేశవ యూత్‌కి లేఖ
- 2021లో ఏకాదశ రుద్రులపై శృంగేరి పీఠాధిపతుల సందేశం
- 2023లో ఢిల్లీ రిపబ్లిక్‌డే పరేడ్‌లో ఏకాదశ రుద్రుల శకటం
- ఏకాదశ రుద్రుల దర్శనానికి పోటెత్తనున్న భక్తులు
- ఈ ఏడాది 3 లక్షల మంది వచ్చే అవకాశం



ఢిల్లీలో గత ఏడాది జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఏకాదశరుద్రుల శకటం

అంబాజీపేట, జనవరి 12: భూమాత పరిచిన పచ్చని తివాచీల్లాంటి వరి చేలు.. ఆ తల్లి ప్రతిష్ఠించిన స్వాగతకేతనాల్లాంటి కొబ్బరి చెట్ల నడుమ.. నేలకు దిగి వచ్చిన ఇంద్రధనస్సులా సాగే కోనసీమ ప్రభల తీర్థం ఓ దృశ్య కావ్యం వంటిది. జీవన విధానంలో ఆధునికత ఎంత సంతరించుకుంటున్నా సంప్రదాయం చెక్కుచెదరలేదనడానికి నిదర్శనంగా నిలుస్తోంది ప్రభల తీర్థం. ఆధ్యాత్మికతకు అందాన్ని జోడిస్తూ కోనసీమలో జరిగే వన్నెల పర్వమే జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ఈ ఏడాది దాదాపు మూడు లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అంచనా. ప్రతిఏటా కనుమ రోజు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో ఏకాదశ రుద్రుల ప్రభల ఉత్సవం జరుగుతుంది. 2020 సంవత్సరంలో గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు జగ్గన్నతోట ప్రభల తీర్థం విశిష్టతను వివరిస్తూ ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. దానికి స్పందించిన ఆయన ప్రతి లేఖ రాశారు. ఏకాదశ రుద్రుల ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆకాంక్షించారు. 2021లో శృంగేరీ పీఠాధిపతికి లేఖ రాయగా ఉత్తరాధికారి విదు శేఖర భారతీస్వామి ఏకాదశ రుద్రుల ప్రాశస్త్యంపై సందేశం పంపించారు. 2023లో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ పెరేడ్‌లో జగ్గన్నతోట ఏకాదశ రుద్రుల ప్రభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శకటంగా శకటంగా ప్రదర్శనలో పాల్గొంది. దీనిని వీక్షించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోపాటు పలువురు ప్రముఖులు తన్మయత్వం చెందారు. దీంతో ప్రపంచం నలమూలలకు ఏకాదశ రుద్రుల ఖ్యాతి విస్తరించింది. గతేడాది కార్తిక మాసంలో ఏకాదశ రుద్రుల దర్శనానికి గోదావరి జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సంక్రాంతికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని సుమారు 120 గ్రామాల్లో ప్రభల తీర్థాలు ఘనంగా జరుగుతాయి. వీటిని కనులారా తిలకించేందుకు ఈ ప్రాంతాలకు చెంది దేశ, విదేశాల్లో స్థిరపడ్డ ప్రముఖులు తప్పకుండా విచ్చేస్తారు. ప్రత్యేకంగా అలంకరించిన ఈశ్వరుని ప్రతిరూపంగా పిలిచే ప్రభలను గ్రామాల్లో ఊరేగిస్తే శాంతి సౌభాగ్యాలు చేకూరతాయనేది పూర్వీకుల ఉవాచ. శాస్త్ర, సాంకేతిక రంగాలు ఎంత పురోభివృద్ధి సాధించినా.. అధునాతన వాహనాలు అందుబాటులోకి వచ్చినా సంప్రదాయబద్ధంగా బండెనక బండి కట్టి రెండెడ్ల బళ్లపైనే ప్రజలు ప్రభల తీర్థాలకు రావడం అనవాయితీ. కొత్తపేట, జగ్గన్నతోట, మామిడికుదురు, అంబాజీపేట, బండారులంక, తొండవరం, చిరతపూడి, ముమ్మిడివరం, అయినవిల్లి, ఐ.పోలవరం, పోతవరంల్లో జరిగే ప్రభల తీర్థాలు ముఖ్యమైనవి.

జగ్గన్నతోట తీర్థానికి ప్రత్యేక విశిష్టత

సుమారు 450 ఏళ్ల కిందట నుంచి కనుమ పండుగ నాడు నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ప్రత్యేక విశిష్టత ఉంది. మకర సంక్రమణం, ఉత్తరాయణ మహాపుణ్యకాలంలో అంబాజీపేట మండల మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే తీర్థం చారిత్రాత్మకమైనది, పవిత్రమైనది. ప్రాచీన కాలంలో తొలిసారిగా ఇక్కడ ప్రభల తీర్థం నిర్వహించారని భోగేశ్వరస్వామి ఆలయంలోని రాగి శాసనాన్ని బట్టి తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఎలాంటి గుడి, గోపురం లేకుండానే ఏడు ఎకరాల కొబ్బరితోటలో తీర్థం నిర్వహించడం ప్రత్యేకత. హిందూశాస్త్రం ప్రకారం ఏకాదశ రుద్రులు కొలువుదీరేది దేశం మొత్తం మీద జగ్గన్నతోట ఒక్కటే. 17వ శతాబ్దంలో కనుమ నాడు ఏకాదశ రుద్రులు లోక కల్యాణార్థం ఇక్కడ సమావేశమయ్యారని చారిత్రక కథనం. పెద్దాపురం సంస్థానాధీశులైన రాజా వత్సవాయి జగన్నాథ మహారాజు (జగ్గన్న) ఇక్కడకు విచ్చేసి ఏకాదశ రుద్రులను దర్శించుకుని ప్రభల తీర్థాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కృషిచేశారని.. అప్పట్నుంచీ ఈ ప్రాంతాన్ని జగ్గన్నతోటగా పిలుస్తున్నారని చరిత్ర ఆధారాలను బట్టి తెలుస్తోంది.

పచ్చని చేలను తొక్కుకుంటూ...

గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి, గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి ప్రభలను ఆయా గ్రామాల యువకులు పంటచేలను తొక్కుకుంటూ అప్పర్ కౌశికను దాటించే సుందర దృశ్యాలను చూసేందుకు వేలాది మంది పోటీపడతారు. అలాగే తొండవరం, వాకలగరువు ప్రభలు 42 అడుగుల ఎత్తులో ఉంటాయి. వీటిని గ్రామం నుంచి తీర్థానికి తీసుకొచ్చే సమయంలో మార్గమధ్యంలో విద్యుత్ లైన్లను తాత్కాలికంగా తొలగిస్తారు. ప్రభల తయారీలో యువకులదే ముఖ్య పాత్ర. తాటిపట్టితో తయారు చేసిన నూలం, మర్రి, టేకు కలపతో తయారుచేసిన బల్ల వెదురు, పోకగెడలతో ప్రభలను తయారుచేసి రంగు రంగుల వస్త్రాలు, నెమలి పింఛాలు, పువ్వులు, ధాన్యం కుచ్చులతో అందంగా తయారు చేసి ఉత్సాహంగా గ్రామాల్లో ఊరేగిస్తారు.

ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

జగ్గన్నతోటలో ఈనెల 16న జరిగే ఏకాదశ రుద్రుల ప్రభల ఉత్సవానికి సుమారు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ట్రాఫిక్, తాగునీరు, వైద్య సదుపాయం, బారికేడ్లు వంటి ఏర్పాట్లు కల్పిస్తున్నారు.

40 ఏళ్లుగా ప్రభ తయారు చేస్తున్నా..



గంగలకుర్రు అగ్రహారం శ్రీవీరేశ్వరస్వామి వారి ప్రభను యువకుల సాయంతో సుమారు 40 ఏళ్లగా తయారు చేస్తున్నాను. ప్రభ తయారీకి చాలా అనుభవం, ప్రావీణ్యం కావాలి. ప్రభ పంటచేలు, కౌశిక నది దాటాల్సి ఉన్నందున అత్యంత పటిష్టంగా తయారుచేస్తున్నాం.

\- శ్రీపాద వెంకటరమణ, జి.అగ్రహారం

పరమశివుడే మా చేలలో వెళ్లినట్టు..



గంగలకుర్రు అగ్రహారం శ్రీవీరేశ్వరస్వామి, గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి రుద్ర ప్రభలు మా పంట చేల మీదుగా వెళితే ఆ పరమశివుడే వెళ్లినట్టు భావిస్తాం. ఈవిధంగా ఊడ్చిన చేలను ఎంతో మంది భక్తులు తొక్కుకుంటూ వెళ్లినా బాగా పండుతాయి.

\- పితాని సత్తిబాబు, రైతు, గంగలకుర్రు



పాశర్లపూడిలో పైపులైన్ నుంచి స్వల్పంగా లీకవుతున్న గ్యాస్

పాశర్లపూడిలో పైపులైన్ నుంచి గ్యాస్ లీక్

మామిడికుదురు, జనవరి 12: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులో గెయిల్‌కు చెందిన పైపులైన్ నుంచి గ్యాస్ శుక్రవారం స్వల్పంగా లీకైంది. పాశర్లపూడి ఓఎన్జీసీ చమురు బావి నుంచి గ్యాస్ నగరం జీసీఎస్‌కు ఈ పైపులైను నుంచి సరఫరా అవుతోంది. నెల రోజుల కిందట ఈ పైపులైను లీకవడంతో అధికారులు తూతూమంత్రంగా మరమ్మతులు నిర్వహించి వదిలేశారని, మళ్లీ అక్కడే శుక్రవారం పైపులైను లీకైందని రైతులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అయితే ఓఎన్జీసీ అధికారులు పైపులైన్‌ను పరిశీలించి వెళ్లారు. అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి పైపులైనుకు పూర్తి స్థాయిలో శాశ్వత మరమ్మతులు నిర్వహించాలని వారంతా కోరుతున్నారు.

మూడు టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత

రాయవరం, జనవరి 12: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరం గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్టు ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని బొలెరో వాహనంలో మాచవరం నుంచి బిక్కవోలు తరలిస్తుండగా రాయవరంలో పట్టుకున్నామన్నారు. డ్రైవర్ షేక్ బషీర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని సీజ్ చేశామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

కడుపునొప్పితో రైల్వే ప్రయాణికుడి మృతి

తుని రూరల్, జనవరి 12: కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో శాలిమార్ నుంచి చెన్నైకు వెళ్తుండగా బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ అల్మాగిరి హుస్సేన్ తీవ్ర కడుపునొప్పితో మృతి చెందాడు. దీన్ని గమనించిన ప్రయాణికులు తునికి చేరుకునే సరికి అత్యవసరంగా రైలు నిలుపుదల చేసి స్టేషన్‌లో గల రైల్వే డాక్టర్ పరిశీలించారు. అయితే అప్పటికే వ్యక్తి మృతి చెందడంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



తుని రూరల్, జనవరి 12: విశాఖపట్నం వైపు వెళ్తున్న రైలు నుంచి తుని రైల్వే పోలీసుల పరిధిలో గుల్లుపాడు వద్ద గుర్తుతెలియని రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకోగా వ్యక్తి అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి రైల్వే ఎస్ఐ అబ్దుల్ మారుఫ్ మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో సంబంధీకులు ఎవరైనా రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.



మృతి చెందిన వ్యక్తిని బయటకు తీస్తున్న దృశ్యం

అడవి పందులకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి

- తోటి వేటగాళ్లు తప్పించుకునేందుకు మృతి చెందిన వ్యక్తిని కాళ్లు కట్టేసి చెరువులో పడేసిన వైనం

జగ్గంపేట, జనవరి 12: వన్యప్రాణులను వేటాడడానికి వెళ్లిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయాడు. జగ్గంపేట తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామ శివారులో కంపిరి సత్యనారాయణ జీడిమామిడి గార్డెన్‌లో ప్రత్తిపాడు గ్రామానికి చెరుకూరి అచ్చిబాబు, ఎర్రా ఈశ్వర్, మేకల కార్తీక్ గురువారం రాత్రి వన్యప్రాణులను వేటాడడానికి వెళ్లారు. అక్కడ కాపవరపు సురేష్, ఎర్రా విష్ణు, బోదిరెడ్డి సుబ్బారావులు వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు ఏర్పాటుచేశారు. వాటిని తాకడంతో కార్తీక్ (30) చనిపోయాడు. తర్వాత నిందితులు ముగ్గురూ కలిసి కార్తీక్ మృతదేహాన్ని గ్రామంలో ఉన్న చెరువులో పడేశారు. పోలీసులు శుక్రవారం మృతదేహాన్ని బయటకు తీశారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని ఎస్ఐ నాగార్జునరాజు తెలిపారు.

మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు హైకోర్టులో ఊరట

రంపచోడవరం, జనవరి12: అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఎస్టీ కాదంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఆమె క్యాస్ట్ సర్టిఫికేట్‌ను రద్దు చేస్తూ ఇటీవల జీవోనెం.2ను ప్రభుత్వం జారీచేసింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. 2016లో తన కులాన్ని ఎస్టీగా కలెక్టరు నిర్ధారించినట్లు ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణ అనంతరం ప్రభుత్వం ఇచ్చిన జీవోను కోర్టు సస్పెండ్ చేసింది.

రాష్ట్ర బాడీబిల్డింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 12: పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో ఈనెల 14న జరిగే రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీలకు జిల్లా నుంచి 8 మంది సభ్యుల జట్టు పాల్గొననుందని బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడకు చెందిన వీరబాబు కెప్టెన్‌గా వ్యవహరిస్తారని, టీమ్ మేనేజర్ కం కోచ్‌గా రాజు హాజరవుతారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గోకవరం, జనవరి 12 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. రంపచోడవరం మండలం తామరపల్లి గ్రామానికి చెందిన కొంజం అఖిల్ (28) అనే యువకుడు శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్‌పై వెళుతున్న సమయంలో కృష్ణుంపాలెం గ్రామ శివారులో బీఎస్ఆర్ కళాశాల సమీపంలో రంపచోడవరం వైపు వెళ్తున్న కారు మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అఖిల తలకు తీవ్రమైన గాయాలుకాగా స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

19 నుంచి కులగణనకు శ్రీకారం : మంత్రి వేణు

రాజమహేంద్రవరం, జనవరి12(ఆంధ్రజ్యోతి): భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఈనెల 19న ఆవిష్కరించనున్న సందర్భంగా కులగణనకు శ్రీకారం చుట్టనున్నట్టు జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణు తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు.. పక్కన టీడీపీ, జనసేన నేతలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బహిరంగ చర్చకు టీడీపీ సిద్ధం
- రూ.13 లక్షల కోట్ల అప్పుపై ఖర్చులు చెప్పాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల

మండపేట, జనవరి 12: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం అప్పులపై చేసిన వ్యాఖ్యలకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిపై చర్చించేందుకు మంత్రి బుగ్గన సిద్ధమా అంటూ చాలెంజ్ విసిరారు. సీఎం జగన్ తన సొంత బడ్జెట్‌ను అమలుచేస్తున్నాడని యనమల ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణంలో బాబుఅండ్‌బాబు కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ, జనసేన నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ఆర్థిక లెక్కలపై అవగాహన లేదన్నారు. ఈ ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రతి వ్యక్తిపై రూ.2.5 లక్షలు రుణ భారం పడిందన్నారు. ఈ ప్రభుత్వంలో చేస్తున్న ఖర్చులకు లెక్కాపత్రం లేకుండా పోయిందని యనమల ఆరోపించారు. ప్రభుత్వం చేసిన అప్పులు రూ.13 లక్షలు కోట్లు మేర ఉన్నాయని.. రాబోయే టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏవిధంగా అప్పులు తీర్చి ప్రజలపై భారం పడకూడదనే అంశంపై టీడీపీ, జనసేన నేతలు చర్చిస్తున్నారని యనమల అన్నారు. ప్రభుత్వంలో సీఎం జగన్ 48 నెలల పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందన్నారు. యువతకు ఉపాధి లేకపోవడం, అప్పుల కారణంగా రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని యనమల ఆరోపించారు. వీటన్నింటికి అధిగమించి రేపు రాబోయే రోజుల్లో ఉమ్మడి ప్రభుత్వం 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడం, ఉపాధి పొందేలా ఆర్థిక సహాయం అందించడం వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏటా రూ.లక్ష కోట్ల మేర అప్పులు చేస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఖర్చులు, అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని యనమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మండపేట, పెద్దాపురం ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, పార్లమెంట్ ఇన్‌చార్జిలు హరీష్ మాధుర్ బాలయోగి, జ్యోతుల నవీన్, మాజీ మంత్రులు చిక్కాల రామచంద్రరావు, గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, దాట్ల బుచ్చిబాబు, అయితాబత్తులు ఆనందరావు, వనమాడి కొండబాబు, చిల్లా జగదీశ్వరి, చెల్లి వివేకానంద, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, వీవీవీ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, నల్లమిల్లి వీర్రెడ్డి, రెడ్డి ప్రసాద్, జనసేన నాయకులు వేగుళ్ల లీలాకృష్ణ, పితాని బాలకృష్ణ, శెట్టిబత్తులు రాజబాబు పాల్గొన్నారు.



కీమోథెరపీ వార్డుని పరిశీలిస్తున్న డాక్టర్ లావణ్యకుమారి

కేన్సర్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలకు చర్యలు

- జీజీహెచ్‌లో 19న 'నవ్య' డెస్క్ ప్రారంభం
- కేన్సర్ వైద్య సేవల కోసం ప్రత్యేక కృషి

జీజీహెచ్(కాకినాడ), జనవరి12: కాకినాడ జీజీహెచ్‌లో కేన్సర్ రోగులకు నాణ్యమెన వైద్య చికిత్సలు అందించేందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జీజీహెచ్‌లో కేన్సర్ రోగులకోసం ప్రత్యేక వార్డు ఉంది. ఇక్కడ అంకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీనివాసన్ నేతృత్వంలో నిష్ణాతులైన వైద్యనిపుణులు రోగులకు వైద్యసేవలందిస్తున్నారు. కేన్సర్‌తో బాధపడేవారికి రేడియేషన్, కీమోథెరపీ అందిస్తున్నారు. రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు టాటా మెమోరియల్ కాన్సర్ ఆస్పత్రి భాగస్వామ్యంతో 'నవ్య' ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. కేన్సర్‌వార్డులోనే నవ్య డెస్క్ ఏర్పాటు చేస్తారు. రోగుల సమగ్ర సమాచారం సేకరించి ఇందులో సమాచారం పొందుపరుస్తారు. రోగుల అనారోగ్య రుగ్మతలను నవ్య ద్వారా కేంద్ర, రాష్ట్రాలు, టాటా మెమోరియల్ ఆసుపత్రిలో ఉన్న నిష్ణాతులైన వైద్యుల సలహాలు, సంప్రదింపులు జరిపి నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నవ్యను ఈనెల 19న ప్రారంభించేందుకు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం కేన్సర్ విభాగంలో పర్యటించి రోగుల వివరాలు, రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలు, మందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నవ్య ప్రారంభోత్సవానికి టాటా మెమోరియల్ కాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహాన్‌శెట్టి, డీఎంఈ డాక్టర్ నరసింహంతో సహ పలువురు ప్రముఖ వైద్యులు విచ్చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ట్రాన్స్ జెండర్లకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు వీలుగా ప్రస్తుతం జీజీహెచ్‌లో ఉన్న టీజీ హెల్ప్‌డెస్క్‌కు అదనంగా 14వ నెంబర్ వార్డు సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ రాహుల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రదీప్, నరసింహులు పాల్గొన్నారు.

23 మద్యం సీసాలతో ఇద్దరు అరెస్టు

ప్రత్తిపాడు, జనవరి 12: కాకినాడ జిల్లా ఏలేశ్వరం, శంఖవరం మండలాల్లో 23 మద్యం సీసాలతో ఇద్దరి వ్యక్తులను ప్రత్తిపాడు సెబ్ అధికారులు అరెస్టు చేశారు. ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ముద్దాడ నాగేశ్వరరావును అరెస్టు చేసి అతని వద్ద 10 మద్యంసీసాలు స్వాధీనం చేసుకున్నారు. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో బత్తుల ఏసుబాబును మరో 13 మద్యం సీసాలతో అరెస్టు చేశారు. ఏలేశ్వరం గ్రామంలో 20లీటర్ల సారాతో జి.గంగలను అరెస్ట్ చేసినట్లు సెబ్ సీఐ అశోక్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బి.శ్రీనివాసరావు, సిబ్బంది వెంకన్నదొర, కృష్ణార్జున, రాజు, దొరబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.



హైస్కూళ్లకు మెటీరియల్స్ అందిస్తున్న పెన్మెత్స నరసింహరాజు

రూ.5 లక్షలతో స్కూళ్లకు మెటీరియల్ అందజేత

అంతర్వేది, జనవరి 12: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలో ఉన్న 15 హైస్కూళ్లకు ఎంఈవో కార్యాలయంలో దాత పెన్మెత్స నరసింహరాజు రూ.5.06 లక్షల విలువైన మెటీరియల్‌ను అందించారు. ఎలక్సర్ మెట్‌ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్)కు సంబంధించి దివంగత నేత మాజీ ఎమ్మెల్యే అల్లూరి కృష్ణంరాజు అల్లుడు నరసింహరాజు పాఠశాలలకు ఇన్వెర్టర్లు, సౌండ్‌సిస్టమ్, సీసీ కెమెరాలు, ప్రింటర్లు బహూకరించినట్టు ఎంఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు డి.కిశోర్, ఎం.వెంకటేశ్వరరావు, గెజిటెడ్ హెచ్ఎంలు ఎస్.సత్యనారాయణ, కోలా వీరాస్వామి, కనకలింగేశ్వరరావు, జగదీష్, శ్రీనివాస్, సత్యనారాయణ, సుజాత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దాతకు చిత్రం పటం అందజేస్తున్న దృశ్యం

అన్నదాన ట్రస్టుకు రూ.2.21లక్షల విరాళం

ఐ.పోలవరం, జనవరి 12: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్ళ వీరేశ్వరస్వామి అన్నదాన ట్రస్టుకు భీమవరం నివాసి ఇందుకూరి రామకోటేశ్వరరాజు రూ.2,21,200 విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా దాతను ఆలయ చైర్మన్ పెన్మెత్స వాసురాజు, ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. తొలుత దాతకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ప్రత్యేక దర్శనం కల్పించారు. ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందించి సత్కరించారు.

'రామభక్తుల కల నెరవేరింది'

కొత్తపేట, జనవరి 12: అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో ఐదు శతాబ్దాల రామభక్తుల కల నెరవేరిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కొత్తపేటలో మీడియాతో మాట్లాడుతూ ఈనెల16న అయోధ్యలో గణపతి హోమంతో మొదలై 22న బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠతో కార్యక్రమాలు పూర్తవు తాయన్నారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ప్రతి ఇంటికీ అందిస్తున్నామని, వాటికి 22న పూజ చేయాలని కోరారు.

చోడవరంలో టీడీపీ ఆధ్వర్యంలో సంకాంత్రి సంబరాలు


ద్రాక్షారామ: భోగిమంట వెలిగిస్తున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

ద్రాక్షారామ, జనవరి 12: చోడవరంలో టీడీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన స్వగృహం వద్ద లేఅవుట్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. నిర్వహించారు. ముందుగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, యువ తులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం మహి ళలు కోలాట నృత్యాలు ఆడారు. ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మ ణ్యం, టీడీపీ నాయకుడు రాయపురెడ్డి రాజాలు భోగి మం టను వెలిగించారు. గంగిరెద్దులఆటను తిలకించారు. కోడి పందాలు వేశారు. హరిదాసు కీర్తనలు ఆలపించారు. రెడ్డి సుబ్రహ్మణ్యం ఎండ్ల బండిపై ఎక్కి కార్యకర్తలను ఉత్సాహ పరిచారు. ముగ్గుల పోటీ విజేతలు జువ్వాది రాజేశ్వరి (రామచంద్రపురంప్రథమ)రూ.10వేలు, అనుసూరిభవానీ (ఆర్యావటం ద్వితీయ) రూ.5వేలు, టి.దేవి, సౌజన్య, నిఖిత ముచ్చుమిల్లి (తృతీయ) రూ.3వేలు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో తెలుగు మహిళ నాయకులు జాస్తివి జయలక్ష్మీ, బళ్ల లక్ష్మీ, టీడీపీ, జనసేన సమన్వయకర్త వైట్ల గజలక్ష్మీలు ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలు, స్వీట్‌బాక్సులు అందించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడి యాల రాఘవన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జులు అక్కల రిష్యంత్ రాయ్, పెంకే సాంబశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు పితాని వీరభద్రరావు, కాళా సత్యనారాయణ, కొసనా శ్రీని వాస్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మలికిపురం: మలికిపురంలో రాజోలు నియోజకవర్గ జనసేన -టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహి ంచారు. మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటుచేశారు. హరిదాసులతో కాలక్షేపం, భోగిమంటలు, గంగిరెద్దుల ఆ టలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జనసేన-టీడీపీ రాజో లు నియోజ కవర్గ సమన్వయకర్త గుండుబోగుల పెదకాపు, బొంతు రాజేశ్వరరావు, డాక్టర్ రాపాక రమేష్‌బాబు, తాడి మోహన్, గెడ్డం మహాలక్ష్మిప్రసాద్, యెనుముల వెంకటప తిరాజా, దిరిసాల బాలాజీ, ఎంపీపీ ఎంవీ సత్యవాణి, జక్కంపూడి శ్రీదేవి, అడబాల రమాదేవి, అడబాల యుగం ధర్, ముప్పర్తి నాని, రాపాక నవరత్నం పాల్గొన్నారు.

పి.గన్నవరం: పి.గన్నవరం సాయితేజ స్కూల్‌లో విద్యా సంస్థల చైర్మన్ అన్నాబత్తుల హనుమాన్, హెచ్‌ఎం సుంక ర వెంకటకృష్ణలు ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబ రాలు నిర్వహించారు. రంగవల్లులు అనంతరం గొబ్బెమ్మలు వద్ద పాటలు అనంతరం ప్రభను మూడురోడ్ల కూడలి వ రకు ఊరేగించి భోగిమంట వేశారు. పి.గన్నవరం గ్రేస్ డి గ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. వి ద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొ న్నారు. పుంగునూరు గిత్తతో ఎడ్లబండి ఏర్పాటు చేసి ప్రభ ను ఊరేగించారు. అనంతరం భోగిమంట వేశారు. ఆయా మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి పాల్గొన్నారు.

ఆత్రేయపురం: స్థానిక మహాత్మాగాంధీ హైస్కూల్లో సం క్రాంతి ముందస్తు సంబరాలు జరిపారు. విద్యార్థులు భోగి మంట వెలిగించి రంగవల్లులు, గొబ్బెమ్మలతో సందడి చేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. సెక్రటరీ-కరస్పాండెంట్ పీఎస్ రాజు, సభ్యుడు ముళ్లపూడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లొల్ల గ్రామంలో శుక్రవారం అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్, సర్పంచ్ కాయల జగన్నాథం విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చేకూరి కృష్ణం రాజు, బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు.

కపిలేశ్వరపురం: అంగర శ్రీసిద్ధార్థ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వ హించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబింపజేశారు. రంగవల్లులు వేశా రు. విజేతలకు బహుమతులు అందించారు. గంగిరెద్దులు, హరిదాసులు, కళా ప్రదర్శనలతో విద్యార్థులు సందడి చేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ వి.దివ్య శేఖర్, కరస్పాం డెంట్ వి.రాజా, ప్రిన్సిపాల్ పి.రమణ పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ముమ్మిడివరం మహిళా కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు, కోలాటం,కోడిపందేలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు చెడీ, కర్రసాము ప్రదర్శిం చారు. సాంప్రదాయ దుస్తులు ధరించి సోదిచెప్పే ఎరుకుల సాని వేషధారణలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. రంగవల్లుల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గోదశి నాగేశ్వర రావు, ఎన్.శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వరరావు, కె.ఆనం ద్‌కుమార్, టీవీకే సూర్యనారాయణ, కరస్పాండెంట్ గణేశు ల బ్రహ్మానందం, ప్రిన్సిపాల్ జీవీ శ్రీరామమూర్తి, డైరెక్టర్లు జె.సురేష్, జె.సతీష్, సంతూర్ విజయలక్ష్మి ఏజెన్సీ, మాణి క్యాంబ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రావులపాలెం: రావులపాలెం సీఆర్సీ ఆధ్వర్యంలో సం క్రాంతి సంబరాలు, వేమన జయంతి 2024 ఆహ్వాన పత్రి కను ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శుక్ర వారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అం దించాలనే సంకల్పంతో ఎన్నో వ్యయప్రయాలు కోర్చి సీఆర్సీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. స్థానిక డాన్‌బాస్కో పాఠశాలలో ప్రిన్సిపాల్ బాల్తాజార్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీ నిర్వ హించారు. మెజీషియన్ చింతా శ్యామ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పి.లింగేశ్వరరెడ్డి, సీహెచ్ తేజశ్రీ న్యాయని ర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు, 22 మందికి కన్సొలేషన్ గిఫ్ట్ అందజేశారు. స్లీవరాజు, సింహరాయులు పాల్గొన్నారు.

ఆలమూరు: జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చొప్పెల్లలో శుక్ర వారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మం టలు, ఎడ్లబండ్లు, హరిదాసులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి. ముగ్గుల పోటీలో విజేతలకు బండారు శ్రీనివాస్ బహుమతులను అందించారు. నాయకులు ముత్యాల రాజ్యలక్ష్మి, సూరపురెడ్డి సత్య, తాళ్ల డేవిడ్, సలాది జేపీ, తమ్మన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

32వ రోజుకు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె


కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు

అమలాపురం టౌన్, జనవరి 12: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శుక్రవారం 32వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట 24గంటల దీక్షను సీఐటీయూ జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్, అంగన్‌వాడీల సంఘ జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంక టేశ్వరరావు, ప్రాజెక్టు కార్యదర్శి కె.బేబీ గంగారత్నం ప్రారం భించారు. సీఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలుచేసే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. దీక్షలో జిల్లా కోశాధికారి పి.అమూల్య, దైవకృప, ఎం.వెంకటలక్ష్మి, కె.పరిపూర్ణ, పెచ్చెట్టి దుర్గమ్మ, ఈతకోట వరలక్ష్మి, టి.రామసీత, మహేశ్వరి, గంటి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: డిమాండ్ల పరిష్కారం కోరుతూ అంగన్‌వా డీలు చేపట్టిన సమ్మె 32వ రోజుకు చేరుకుంది. ముమ్మిడివరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ముమ్మిడివరం సీడీపీవో కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన సమ్మె శిబిరంలో శుక్రవారం ముఖానికి మాస్కులు, చెవిలో పువ్వులు పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డి చిత్రపటం ముందు 32 అంకె కావ్రాత్తితో నిరసన తెలిపారు. 32రోజులుగా సమ్మె చేస్తున్నా సీఎం జగన్ స్పందించకపోవడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. జగన్మోహన్‌రెడ్డి చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. అందుకే తమ సమ స్యకు పరిష్కారం జరగట్లేదు అన్నట్టు వారు నిరసన తెలిపారు. దీక్షా శిబిరంలో ఎస్.దుర్గామహేశ్వరి, ఎం.జయలక్ష్మి, వి.తలుపుల మ్మ, ఎస్.కనకదుర్గ, టి.శ్రీదేవి, జి.శ్రీదేవి, జి.అరుణకుమారి, ధన లక్ష్మి, ఎస్.కనకదుర్గ, విజయకుమారి, వి.మంగాయమ్మ, సుబ్బ లక్ష్మి, నాగరత్నం పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.దు ర్గాప్రసాద్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు.

రామచంద్రపురం: సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల దీక్షలు 32వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక మున్సిపల్ కార్యాల యం ఎదుట కె.గంగవరం, రామచంద్రపురం మండలాల ప్రాజె క్టులకు చెందిన అంగన్వాడీలు దీక్షలు ప్రారంభించారు. యూని యన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, సీఐటీయూ జిల్లా కార్య దర్శి నూకల బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వీడి అంగన్వాడీ ఆడపడుచుల ఘోషను అర్థం చేసుకోవాల న్నారు. తర్వాత రోడ్డుపై వంటావార్పు చేపట్టి నిరసన తెలిపారు.

పి.గన్నవరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్ర వారం అంగన్‌వాడీలు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కె.నాగలక్ష్మి, ఎ.అనంతలక్ష్మీదేవి, ఏవిఎల్ రాజ్యలక్ష్మి, డి.సుమలత, కె.హేమలత, ఐ.మీనాక్షి, జి.దు ర్గాలక్ష్మి, జి.వి.ఎస్.కుమారి, వి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మామిడికుదురు: ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపిస్తే కుర్చీ ఎక్కి తమ నెత్తిన కుర్చున్నారని పేర్కొంటూ తలపైన కుర్చీలు పెట్టుకుని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. 32వ రోజు డిమాండ్లు పరిష్కరించాలంటూ తలపైన కుర్చీలు పెట్టుకుని నిరసన తెలిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరిం చా లని కోరారు. అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

రేపటి నుంచి భారత్ జోడో న్యాయయాత్ర

అమలాపురం రూరల్, జనవరి 12: ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ ఈనెల14వ తేదీ నుంచి భారత్ జోడో న్యాయ యాత్రను తిరిగి ప్రారంభించనున్నట్టుపార్టీ జిల్లా శాఖ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మణిపూర్ నుంచి ప్రారంభ మయ్యే యాత్ర మార్చి20న ముంబైలో ముగుస్తుందన్నారు. యాత్ర పోస్టర్లను బండారులంకలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యా లయంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు యార్లగడ్డ రవీంద్ర, పీసీసీ ప్రధాన కార్యద ర్శులు అయితాబత్తుల సుభాషిణి, మాచవరపు శివన్నారాయణ, నాయకులు వంటెద్దు బాబి, దోనిపాటి విజయలక్ష్మి, వడ్డి నాగేశ్వరరావు, కుడుపూడి శ్రీనివాస్, రాయుడు వెంక టరమణ, రాయుడు విజయలక్ష్మి, దీపాటి సత్య పాల్గొన్నారు.

టీడీపీ జెండా, అజెండా కార్మిక శ్రేయస్సే
టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు


రఘురామరాజుకు స్వాగతం పలికి అభినందిస్తున్న బండారు సత్యానందరావు

కొత్తపేట, జనవరి 12: టీడీపీ జెండా, అజెండా కార్మిక శ్రేయస్సేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యా నందరావు పేర్కొన్నారు. టెక్కలి నుంచి కుప్పం వరకు టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ రాజు చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్ర శుక్రవారం కొత్తపేట చేరుకుంది. ఆయనకు పార్టీ కార్యాలయం వద్ద బండారు సత్యానందరావు టీడీపీశ్రేణులతో కలిసి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులను చైతన్యపరిచేందుకు టీడీపీకి అనుబంధంగా వున్న టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రఘురా మరాజు కార్మికులకు కల్పించాల్సిన సదుపాయల ఆవశ్య కతపై మాట్లాడారు. టీఎన్టీయూసీ నాయకులు సబ్బతి ఫణేశ్వరరావు,బండారు సూర్యనారాయణమూర్తి, కుసుమ సూర్యనారాయణ, అద్దంకి చంటిబాబు, తాడి శ్రీనివాస రెడ్డి, మేడిద వెంకటేశ్వరరావు, వనుము నాగరాజు, అన సూరి ప్రసాద్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, వాసంశెట్టి స త్యనారాయణ, యల్లమిల్లి జగన్మోహన్ పాల్గొన్నారు.

ముమ్మిడివరానికి టీఎన్‌టీయూసీ బస్సు యాత్ర

ముమ్మిడివరం, జనవరి 12: టీఎన్‌టీయూసీ కార్మిక చైతన్య బస్సుయాత్ర శుక్రవారం ముమ్మిడివరం చేరుకుం ది. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టు ముక్కల రఘురామరాజు, జోన్-2 అధ్యక్షుడు సబ్బతి ఫణీశ్వరరావు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు సంఘీ భావం తెలిపారు. టీఎన్‌టీయూసీ సంఘ సభ్యులు గీతాలు ఆలపిస్తూ అంగన్‌శాడీలను ఉత్తేజ పరిచారు. చంద్రబాబు హయాంలోనే అంగన్‌వాడీలకు న్యాయం జరిగిందని, టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చాక వారి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, చెల్లి వివేకానంద, గంటి హరీష్‌మా ధుర్, గొలకోటి దొరబాబు, మందాల గంగసూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, ధూలి పూడి బాబి, కుసుమ సూర్యమోహనరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో కె.గంగవరం విద్యార్థుల ప్రతిభ

కె.గంగవరం, జనవరి 12: అగస్త్య ఇంటర్నే షనల్ ఫౌండేషన్ జిజ్ఞాస ఈనెల9,10 తేదీల్లో జూమ్ ద్వారా విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించగా కె.గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల భౌతికశాస్త్రం ఉపాధ్యాయుడు పి.వి.బ్రహ్మానందం తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి 329 ప్రాజెక్టులు నమోదు చేసుకోగా 47ప్రాజెక్టులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. వీటిలో కె.గంగ వరం ఉన్నత పాఠశాల విద్యార్థులు డి. భార్గవి, ఓ. నాగమణి, రూపొందించిన వీల్‌చైర్ కమ్ స్ట్రెచర్ అందరి మన్ననలు పొంది ప్రత్యేక ప్రోత్సాహక బహుమతితో పాటు రూ.1000 నగదు బహుమతిని అందుకున్నట్లు ఆయన వివరించారు.

'వైసీపీ పాలనకు చివరి రోజులు'

అల్లవరం, జనవరి12: ప్రజలను అనేక విధాలు గా ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, రానున్న ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని జనసేన అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి శెట్టిబత్తుల రాజబాబు పిలుపునిచ్చారు. జనసేన మహా సంకల్ప యాత్రలో 81వ రోజైన శుక్రవారం జనసేన, టీడీపీ నాయ కులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తిక్కా శేషుబాబు, తెలుగురైతు మండల అధ్య క్షుడు ఆకుల లక్ష్మణరావు, తిక్కా వీరభద్రం, గోళ్ల కమల, ఇసకోను సాంబశివరావు, తిక్కా శ్రీరామమూర్తి, సందాడి శ్రీను, మోకా బాలయోగి, ఆర్.నాగేశ్వరరావు, చంటి, శివ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు సముచిత స్థానం


ఉప్పలగుప్తం: జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి అయితాబత్తుల ఆనందరావు

ఉప్పలగుప్తం, జనవరి 12: బీసీలకు పాలనలో సముచిత స్థానం దక్కాలంటే వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిని గెలిపించాలని టీడీపీ అమలాపురం అసెంబ్లీ ఇన్‌చార్జి అయి తాబత్తుల ఆనందరావు కోరారు. టీడీపీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఎస్.కొత్త పల్లిలో జయహో బీసీ సమావేశం జరిగింది. ఆనందరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీకి బీసీలు దన్నుగా ఉండి గెలిపిస్తే ఇప్పుడు జగన్ వారి వెన్ను విరిచారని ఆరోపించారు. టీడీపీ-జనసేన కూటమిని గెలిపించిపూర్వ వైభవం తెచ్చుకు నేందుకు బీసీలంతా ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుత్తుల నాగేశ్వరరావు, మత్స్యకార సాధికార సమితి జిల్లా కన్వీనర్ లంకే భీమరాజు, రాష్ట్ర పరిశీలకుడు మురళీకృష్ణంరాజు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజ యలక్ష్మి, బీసీ నాయకులు రాజులపూడి భీముడు, మల్లాడి వెంకటరమణ, యరగర్ర వెంకటేశ్వరరావు, కె.పెద్దిరాజు, చిక్కం జంగమయ్య, నల్లా బాబండి, రవణం మధు, పెయ్యల దుర్గా రావు, లంకే శ్రీను, కొంకి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రా.. కదిలిరా.. సభలకు విశేష స్పంద

రాజోలు, జనవరి 12: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా..కదిలిరా.. సభలకు విశేష ప్రజాదరణ లభిస్తోందని మాజీ మంత్రి గొల్ల పల్లి సూర్యారావు అన్నారు. తాటిపాకలో ఆయన స్వగృహం వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రాయలసీమలో, పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో, విజయన గరం జిల్లా బొబ్బిలిలో, తూర్పుగోదావరి జిల్లా తునిలో రా.. కదిలిరా.. సభలకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మండపేటలో ఈనెల20న జరిగే రా.. కదిలిరా.. సభను విజయవంతం చేయాలని గొల్లపల్లి పిలుపునిచ్చారు. ఎంపీపీ కేతా శ్రీను, టీడీపీ మండల అధ్య క్షుడు గుబ్బల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాగంటి స్వామి, తాటిపాక గ్రామశాఖ అధ్యక్షుడు గుడ్డటి చిట్టబ్బాయి, నాగిరెడ్డి గోపి, పితాని సూరిబాబు, ఉల్లంపర్తి భాస్కరరావు, చిట్టూరి సంతోష్, వలవల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల అభ్యున్నతి టీడీపీ బాధ్యత

మలికిపురం, జనవరి 12: బలహీనవర్గాల అభ్యున్నతి బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. విశ్వేశ్వరాయపురం నుంచి ప్రారంభించిన జయహో బీసా యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లను 24శాతం తగ్గించి వారి రాజకీయ భవిష్యత్తు నాశనం చేసిందన్నారు. యాత్ర విశ్వేశ్వరాయపురం నుంచి లక్కవరం, ఇరుసుమండ, గుబ్బలపాలెం, బట్టేలంక, అడివిపాలెం, కత్తిమండ మీదుగా మలికిపురం చేరుకుంది. పరిశీలకుడు చిటికెన రామ్మోహన రావు, రాజోలు నియోజకవర్గ జనసేన, టీడీపీ సమన్వయకర్త గుండుబోగుల పెదకాపు, ఎంపీపీ కేతా శ్రీనివాస్, చెల్లింగి సత్యనారాయణ, బొక్కాగోవిందు, కడలి వెంకటరత్నం, చెల్లింగి జగన్, మందపాటి నాగేశ్వరరావు, కడలి కిశోర్, గుబ్బల విక్రమ్, కొల్లు ఏడుకొండలు, గాడి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగెన రాధాకృష్ణ, చాగంటి స్వామి పాల్గొన్నారు.

స్వామివివేకానంద జయంతి

కొత్తపేట, జనవరి 12: స్వామి వివేకానంద యోగా శ్రమం ఆధ్వ ర్యంలో వడయార్ శిల్పాకళా మందిరంలో వివేకానందుని విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేబండారు సత్యా నందరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉద్యోగ విరమణ పొందిన గురువులు నల్లాసత్యనారాయణమూర్తి, మాచిరెడ్డి సత్యనారాయణలను దుశ్శాలువాలతో సత్కరిం చారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. యోగా గురువు ఆకుల శ్రీనివాస్, ప్రముఖ శిల్పి రాజ్ కు మార్ వడయార్, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, గుబ్బల మూర్తి, విళ్ల మారుతీప్రసాద్, నిమ్మ కాయల చిన్నయ్య, చోడపనీడి శ్రీను పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారానికి హెచ్‌ఎం కృష్ణారెడ్డి ఎంపిక

రావులపాలెం, జనవరి 12: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆయన తల్లిదండ్రులు కేవీఆర్-జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టుపేరిట ప్రతిభా పురస్కారాలు అంద జేస్తున్నారు. దీనికి తనను ఎంపిక చేసినట్టు ఈతకోట జడ్పీ పాఠశాల హెచ్‌ఎం కేఎస్వీ కృష్ణారెడ్డి తెలిపారు.

జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు ప్రారంభం

అమలాపురం టౌన్, జనవరి 12: స్వామివివేకానంద జయంతిని పుర స్కరించుకుని శుక్రవారం దుడ్డువారి అగ్రహారంలోని ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో ద్వితీయ గోదావరి జోనల్ స్థాయి బాడిబిల్డింగ్, ఫిజిక్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2024 పోటీలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ప్రారంభించారు. జోనల్ స్థాయిలో పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల నుంచి 160మంది బాడీబిల్డర్లు హాజరయ్యారు. బాడీ బిల్డింగ్‌లో 55కిలోల నుంచి 75కిలోల పైబడిన విభాగాలతో పాటు మాస్టర్స్, దివ్యాంగ, ఫిజిక్ స్పోర్ట్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ప్రారంభ వేడుకల్లో ప్రముఖులు అల్లాడ శరత్‌బాబు, గోకరకొండ నాగేంద్ర, పప్పుల శ్రీరామచంద్రమూర్తి, జంపన సుమన్‌వర్మ, రమణ, వేణుగోపాల్ పాల్గొన్నారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యెనుముల కృష్ణపద్మరాజు, కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు, ఆఫీసర్స్ క్లబ్ కార్య నిర్వాహక కార్యదర్శి రంకిరెడ్డి విశ్వనాథం పర్యవేక్షణలో జరిగిన పోటీలకు న్యాయనిర్ణేతలుగా వి.శ్రీనివాసరాజు, గళ్లా శ్రీనివాస్, డొమ్మేటి వెంకట రమణ, ఎం.పోలయ్య, బి.ప్రకాష్, బి.కృష్ణ వ్యవహరించారు.

కాల్వ ఆధునికీకరణ అభినందనీయం

ఐ.పోలవరం, జనవరి 12: మురమళ్ళ-గుత్తెనదీవి కాల్వను ఆధునికీకరం చడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటకాల్వ గుర్రపుడెక్కతో మూసుకుపోవడంతో తొలకరికి పంటపొలాలకు సాగునీరందలేదు. ఈకార ణంగా కొందరు రైతులు సార్వాకు స్వస్తి పలికారు. ఈ సమయంలో జడ్పీ టీసీ ముదునూరి సతీష్‌రాజు, రైతు నాయకుడు కోరుకొండ సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పిన్నమరాజు శ్రీనురాజు రైతులతో కలిసి కలెక్టర్‌తో మాట్లాడి పంటకాల్వలో పూడికతీత పనులు చేయించారు. నాయకులను శుక్రవారం రైతులు సత్కరించారు. సాగిరాజు వాసురాజు, ముదునూరి శ్రీను రాజు, వరహాలరాజు, వేగేశ్న సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ముంబై ఎగ్జిబిషన్‌లో మలికిపురం ఫొటోగ్రాఫర్లు

మలికిపురం, జనవరి 12: ఆలిండియా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ముంబైలో బాంద్రాలో జియోవరం నిర్వహించిన ఆలిండియా ఫొటో గ్రాఫర్ల ఎగ్జిబిషన్‌లో మలికిపురానికి చెందిన ఫొటోగ్రాఫర్లు సీవీ రావు, మీనన్, సాయికుమార్, చంద్రమౌళి పాల్గొన్నారు. ఫొటోగ్రఫీ అసోసియేషన్ స్థాపించి 50ఏళ్లపూర్తయిన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగాఉన్న ఫొటోగ్రఫీ వర్క్ షాపులు ఏర్పాటుచేసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు సీవీ రావు తెలిపారు.

డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పోరాడతాం



యానాం, జనవరి 12: యానాం గోపా ల్‌నగర్ సమీపంలో డంపింగ్‌యార్డు ఏర్పాటును అంగీకరించేది లేదని, డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పోరాడు తున్న ప్రజలకు తాము పూర్తి సహకారం అందిస్తామని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. డంపింగ్‌యార్డును వ్యతిరేకిస్తూ స్థానిక మాజీ మున్సిపల్ వైస్‌చై ర్మన్ పెండెం సూర్యప్రకాష్, స్థానిక యువత నేతృత్వంలో నిరసన చేపట్టారు. ఈనిరసనకు మల్లాడి కృష్ణారావు సంఘీభావం తెలిపారు. డంపింగ్ యార్డు ఏర్పాటుపై కోర్టులో కేసు వేశానని, జరిగిందని ఈనెల23న తీర్పు వస్తుం దన్నారు. ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తన మద్దతు తెలిపి, ప్రజల తరపున పోరాడతానని అన్నారు. అనంతరం నిర్వాహకులు పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రతినిధులుపాల్గొన్నారు.

రామచంద్రపురం సీఐగా దొరరాజు



రామచచంద్రపురం, జనవరి 12:రామచంద్రపురం సీఐగా దొరరాజు శక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన వి.దుర్గారావు ఏలూరుకు వీఆర్‌పై వెళ్లారు. గతంలో కె.గంగవరం, మండపేట ఎస్ఐగా ఆయన పనిచేశారు. కాకినాడ సీసీఎస్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మలికిపురం, జనవరి 12: గూడపల్లి పల్లిపాలెంలో జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించే మంచినీటి పైపులైను పనులకు ఎమ్మెల్యే రాపాకవ ప్రసాద రావు శంకుస్థాపన చేశారు. చింతలమోరి, గొల్లపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేయు మంచినీటి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ బళ్ల ప్రసన్నకుమారి, అడబాల బ్రహ్మాజీ, యెనుముల నారాయణస్వామి, సుంకర బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీని వైసీపీ కార్యకర్త చింపి వీరంగం చేయడం దారుణం

రావులపాలెం, జనవరి 12: జనసేన జెండా దిమ్మ ఆవిష్కరించే ప్రాం తంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని వైసీపీ కార్యకర్త చింపి వీరంగం చేయడం దారు ణమని మాజీఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించి జరిగిన దారుణాన్ని ఖండించారు. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: గుంటూరు కారం
వెంకటరమణ	: గుంటూరు కారం
శ్రీలలిత	: గుంటూరు కారం
శేఖర్ స్క్రీన్-1	: హనుమాన్
శేఖర్ స్క్రీన్-2	: ఆక్వామెన్
రమా	: గుంటూరు కారం
గణపతి	: ఎక్ట్రార్డనరీ
వెంకటపద్మావతిస్క్రీన్-1	:గుంటూరు కారం
వెంకటపద్మావతి స్క్రీన్-2	: సలార్

వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి

పి.గన్నవరం, జనవరి 12: క్షతగ్రాతుల విషయంలో నిర్ల క్ష్యంగా వ్యహరించిన వైద్యురాలు డాక్టర్ చందనపై చర్యలు తీ సుకోవాలని బాధిత కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. బా ధితులతో పాటు అబ్దుల్‌కలామ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భీ మాల వెంకటేశ్వరరావు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రా ఘవేంద్రరావుకు వినతిపత్రం అందించారు. గురువారం మొం డెపులంకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ముగ్గురు యువకులను 108లో సీహెచ్‌సీకి తరలించగా, వారికి వైద్యం అందిచేందుకు సిద్ధపడుతున్న ఆర్థోపెడిక్ డాక్టర్‌ను డాక్టర్ చం దన అడ్డుపడి మీరు డ్యూటీలో లేరని అక్కడ నుంచి పంపిం చివేశారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఆరుమిల్లి రాంబాబు, నూకపెయ్యి రాజేంద్రప్రసాద్, ఎస్.బుజ్జి, యల్లమి ల్లి రత్నంరాజు, కొండేటి నాని, పోతుమూడి సూర్యనారాయణ, పల్లి రాంబాబు, కె.రమణ గవర దాసు తదితరులు ఉన్నారు.

వివేకానందునికి ఘన నివాళి

అయినవిల్లి జనవరి 12: స్వామివివేకా నంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ గోదశి గంగరాజు పేర్కొన్నారు. శుక్ర వారం వివేకానంద వారధి వద్ద ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసినివా ళులర్పించారు. ఈసందర్భంగా ముగ్గుల పోటీ,ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గోదశి నాగేశ్వరరావు, కొప్పిశెట్టి కృష్ణమూర్తి, వేగి రౌతు రాజబాబు, భీమవరపు గంగాధర రావు, తొత్తరమూడి ప్రభాకరరావు, కోనె రామకృష్ణారావు, జంగా డేవిడ్‌రాజు, రంకి రెడ్డి రాంబాబు, యల్లమిల్లి నాగేశ్వర రావు, శీలం సత్యనారాయణ పాల్గొన్నారు.

'దివ్యాంగులను నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం'

మలికిపురం, జనవరి 12: ఐదేళ్లుగా దివ్యాంగులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మలికిపురం గాంధీబొమ్మల సెంటర్‌లో దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు బొమ్మిడి నరసిం హస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గుండుబోగుల పెదకాపు పాల్గొని దివ్యాంగులకు మద్దతు పలికారు. దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో బొంతు రాజేశ్వరరావు, రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, యెనుముల వెంకటపతిరాజా, అడబాల యుగంధర్, బొక్కా గోవిందు, పిండి సత్యనారాయణ, చాగంటి స్వామి, అల్లూరి రంగ రాజు, దివ్యాంగుల ప్రతినిధులు ఆకుల బేబి, సలాది మూర్తి, పితాని ఏసు బాబు, నల్లి సుధాకర్, చిట్టిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పచ్చళ్ల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

ఆత్రేయపురం, జనవరి 12: స్వయంసహాయకసంఘాల మహిళలు పచ్చళ్ల తయారీతో జీవనోపాధి పొందుతున్నారని, ఆయా పరిశ్రమలను ఆదుకునేం దుకు యంత్రాల కొనుగోలుకు రుణాలందిస్తామని డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శివశంకర్ ప్రసాద్ అన్నారు. నార్కెడమిల్లి సచివాలయంలో సర్పంచ్ పాలా నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన డ్వాక్రా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ జోనల్ మేనేజరు మారుతిపచ్చళ్ల తయా రీలో మిషనరీ పద్ధతులు, వినియోగం, సబ్సిడీపై యంత్రాలు అందించే విధా నాలు వివరించారు. డీఆర్డీఏ అదనపు పథక సంచాలకుడు జిలాని, డీపీఎం అన్నపూర్ణ, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పరిపాలనాధికారి సురేంద్రరెడ్డి, కోఆర్డినేటర్ పుష్ప, ఏపీఎం అప్పలకొండ, ఎంపీటీసీ వెంకటరమణ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

అల్లవరం, జనవరి 12: తూర్పులంకలో వెల్‌నెస్ సెంటర్, ఆర్బీకేలను ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌తో కలిసి మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం ప్రారంభించారు. తూర్పులంక, గోడిల్లో ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులు, మొగళ్లమూరు, అల్లవరం వీరన్నమెరకలో ఎస్సీ కమ్యూనిటీ భవ న నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఇళ్ల శేష గిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీడీవో టీఎస్ఎస్ కృష్ణమోహన్, తహసీల్దారు ఎస్ఎస్ఎస్ ప్రసాద్, వైస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ, ఏఈలు జి.సంపత్, జి.స్వామి, కొనుకు బాపూజీ, తిక్కా ప్రసాద్, సర్పంచ్‌లు కడలి గంగాచలం, రాయుడు విష్ణు, సాధనాల వెంకట్రావు, చిట్టినీడి శ్రీదేవి, తిక్కిరెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీలు ఎన్.మౌనిక, మాకే కృష్ణమూర్తి, పి.రాజేశ్వరి, యల్లమిల్లి బోస్, దాసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య పూజా అక్షింతలు పంపిణీ

అల్లవరం, జనవరి 12: వెదుళ్ళపాలెంలో అయోధ్య పూజా అక్షింతలు, రాముని ఫొటో, కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. మండల ప్రముఖ్ గుడాల పుల్లయ్యశెట్టి, మామిడిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన సీఎం జగన్: వేగుళ్ల

కపిలేశ్వరపురం, జనవరి 12: సంక్షేమం పేరిట ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఊబిలో నెట్టిన ఘనత సీఎం జగన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులు, జనసేన పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణతో కలిసి వల్లూరులో బాబుషూరిటీ భవి ష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. రాబోయేది తెలుగుదేశం, జన సేన సంకీర్ణ ప్రభుత్వమని, రాష్ట్రభవిష్యత్ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మాత్రమే తీర్చిదిద్దగలరని అన్నారు. గ్రామ సర్పంచ్ దాసి మీనాకుమారి, టీడీపీ, జనసేన నాయకులు ముత్యాల శ్రీధర్, వల్లూరి వీరబాబు, లంక ఇమ్మానియేల్, సలమూరి శశికిరణ్, కోట పుల్లాజీ, పిల్లి శ్రీనివాస్, పుట్టపర్తి వీరన్న, అగస్త్యేశ్వరరావు, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 3,548 అర్జీలు పరిష్కారం

పి.గన్నవరం, జనవరి 12: ఓటర్లు నమోదులో భాగంగా నియోజవర్గ వ్యా ప్తంగా 4,633అర్జీలు స్వీకరించగా 3,548అర్జీలు పరిష్కరించినట్టు తహసీల్దార్ జీఆర్ ఠాగూర్ తెలిపారు. మరో 817నిర్ణీత గడువులోగా పూర్తిచేస్తామన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తోలేటి సత్తిబాబు, యన్నాబత్తుల ఆనంద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

11మోటారుసైకిళ్లు స్వాధీనం

అమలాపురం టౌన్, జనవరి 12: బైకు సైలెన్సర్లు తీసి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా డ్రైవింగ్ చేస్తూ పట్టణంలో హల్‌చల్ చేసిన యువకుల నుంచి 11మోటారుసైకిళ్లను శుక్రవారం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ టి.క్రాంతికుమార్ తెలిపారు. డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్ పర్యవేక్షణలో తెల్లవారుజాము నుంచి ద్విచక్ర వాహనాలతో హల్‌చల్ చేసిన యువకులను గుర్తించి వారి నుంచి బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఉప్పలగుప్తం, జనవరి 12: సంక్రాంతికి కోడి పందాలు, గుండాట నిర్వహణ చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు. అమలాపురం రూరల్ సీఐ వీర బాబు, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు శుక్రవారం మాట్లాడుతూ ప్రభల తీర్థాల్లో అశ్లీల నృత్య ప్రదర్శనలు నిషిద్ధమన్నారు. అంతకు ముందు తహసీల్దారు కార్యా లయంలో తహసీల్దారు జవ్వాది వెంకటేశ్వరి ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. కోడి పందాలకు సంబంధించి మండలంలో ఇప్పటివరకు 62మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని సీఐ చెప్పారు.

రాజోలు: సంక్రాంతి పేరుతో రాజోలు సర్కిల్ పోలీసుస్టేషన్ పరిధిలో కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని రాజోలు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపారు. కోడిపందేలు, పేకాట, గుండాట నిర్వహించడం, పాల్గొనడం నేరమన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

కాట్రేనికోన: కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ముమ్మిడి వరం సీఐ కొండయ్య, ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు. పందాలు, జూదక్రీ డలు నిర్వహించకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

ఆలమూరు: కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. శుక్రవారం ఆలమూరులో ప్రచార వాహనాన్ని తహసీల్దారు ఐపీ శెట్టి, ఎస్ఐ ఎల్.శీనునాయక్, పశువైద్యాధికారి వినోద్‌కుమార్, సమత రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం మడికిలో అవగా హన సదస్సు నిర్వహించారు. కోడి పందాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆలయంలో అంకంరెడ్డి పూజలు

అంతర్వేది, జనవరి 12: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాష్ట్ర నవరత్నాలు కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ అంకంరెడ్డి నాగనారాయణ మూర్తి విచ్చేశారు. దర్శనం అనంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించారు. అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించాలి

రాయవరం, జనవరి 12: సోమేశ్వరంలో వ్యవసాయశాఖ, ఆత్మ సయుంక్త ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. స్థానిక సర్పంచ్ అరిష్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆత్మ పీడీ జ్యోతిర్మయి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వీఎస్.రాజశేఖర్, ఆలమూరు వ్యవ సాయశాఖ ఏడీ కె.నాగేశ్వరరావు హాజరయ్యారు. రైతులకు పలు సూచన లు, సలహాలు అందించారు. రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటిం చాలని కోరారు. రైతుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలిచ్చారు. రైతులు, మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, ఆర్‌బీకేల అధ్యక్షులు పాల్గొన్నారు.